క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని మేడారం, కొత్తూరు సబ్‌స్టేషన్‌లో నేడు(సోమవారం) పీటీఆర్ మార్చుతున్నట్లు సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. పీటీఆర్ మార్చడంతో సబ్‌స్టేషన్ పరిధిలోని నార్లాపూర్, ఎల్బాక, పడిగాపూర్, బయ్యక్కపేట, వెంగ్లాపూర్ గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాదారులు గమనించి తమకు సహకరించాలన్నారు.

జీపీ కార్యదర్శుల బదిలీ

మంగపేట : మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తు కలెక్టర్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో మండలంలోని కమలాపురం పంచాయతీ కార్యదర్శి సాదు మురళి, కొత్తూరుమొట్లగూడెం కార్యదర్శి సునీత, కత్తిగూడెం కార్యదర్శి అప్జుద్‌పాష, వాగొడ్డుగూడెం కృష్ణాజీ, నర్సింహాసాగర్ రూప్‌సింగ్, వాగొడ్డుగూడెం సలీంపాష, బాలన్నగూడెం సాంబమూర్తి, కొత్తమల్లూరు కార్యదర్శి వనజ, దోమెడ కార్యదర్శి సృజన, బోరునర్సాపురం విద్యావతి, మల్లూరు కార్యదర్శి ఎల్లస్వామి ఉన్నారు.

నూతన చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

మహాముత్తారం: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా జీఓ నంబర్ 3ను పునరుద్ధరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుదారు. ఆయన వెంట జిల్లా నాయకులు చిన్న రాజేందర్, తోట చందన, రాజేశ్వరి, శ్రీలత, మల్లక్క, రాజక్క, పోసక్క, లక్ష్మీ, పవన్ ఉన్నారు.

ఆశవర్కర్లకు ఆర్థికసాయం



మల్హర్: తమ సమస్యల పరిష్కారానికి ఆశవర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నారు. కాగా, ఆదివారం తెలంగాణ నిర్మాణ పార్టీ, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వారికి మద్దతు ప్రకటించి ఆర్థిక సాయం అందించారు. ఆశవర్కర్ల జీతాలు రూ.18వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'సమస్యల పరిష్కారంలో విఫలం'

భూపాలపల్లి రూరల్: జిల్లాలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది వర్షాలు అధికంగా పడి చెరువులు కుంటలు తెగిపోయినప్పటికీ రైతులను ఆదుకోలేదన్నారు. జర్నలిస్టులకు పదేళ్లుగా ప్రత్యేక ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ప్రత్యేక కాలనీలు నిర్మిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినప్పటికీ ఈ జిల్లాకు నీటి చుక్క ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాలో విద్యారంగం మరింత వెనుకబడిపోయిందని, ముఖ్యంగా విద్యార్థులకు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బీఈడీ కళాశాలలు నిర్మించాల్సిన అవసరమున్నప్పటికీ వాటి ఊసేత్తక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శణం అన్నారు.

దామెరకుంటను మండలంగా ప్రకటించాలి

కాటారం: మండలంలోని దామెరకుంటను మండలంగా ఏర్పాటు చేయాలని యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామియాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన సందర్భంగా దామెరకుంట మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. దామెరకుంట గ్రామం చుట్టూ పలు గ్రామాలు ఉండటంతో పాటు మహదేవపూర్ మండలం పరిధిలోని అన్నారం బ్యారేజీ ఉందన్నారు. పూర్వమే దామెరకుంట మండలం ఏర్పాటు కావాల్సి ఉండగా కొందరు కావాలని కాటారానికి తరలించారని ఆరోపించారు. మండలం ఏర్పాటుకు సంబంధించి దామెరకుంటలో 1986లో పోలీస్‌స్టేషన్, ఆరోగ్యకేంద్రం, టెలిఫోన్‌లైన్ ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. దామెరకుంట మండలంగా ఏర్పాటు జరిగే వరకు ఉద్యమిస్తానని స్పష్టం చేశారు.

కేటీఆర్ సభకు తరలిరావాలి

టేకుమట్ల: జిల్లా కేంద్రంలో కలెక్టర్ నూతన భవన ప్రారంభోత్సావానికి విచ్చేస్తున్న మంత్రి కేటీఆర్ కా ర్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తరలిరావాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ఆదివా రం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

గుడుంబా తయారు చేయొద్దు



వెంకటాపురం(కె): గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్



వాజేడు: అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్ రావు, పోలీసులు

వెంకటాపురం(కె) : గుడుంబా తయారు చేసిన, విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం ఎస్సై అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుడుంబా తయారు చేయటం, విక్రయించడం చట్టరీత్యా నేరమని అలా తయారు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామల్లో ఎవరైనా గుడుంబా తయారు చేస్తున్న, విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రశుస్త, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

వాజేడు : మండల పరిధిలోని కోయవీరాపురం గ్రామంలో ఆదివారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసులు మాట్లాడుతూ.. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో గొడవలు పడొద్దని, గుడుంబా విక్రయించరాదని సూచించారు.

'బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి'



మాట్లాడుతున్న సత్యనారాయణ

వెంకటాపురం(కె) : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగులు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో పూనెం సాయి అధ్యక్షతన గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారుతాయని, నిధులు, నియామకాలు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ఎంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు తగిన న్యాయం చేస్తానని చెప్పిన కేసీఆర్ ఆదివాసీ చట్టాలను నీరు కారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఆదివాసీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాక సురేష్, సాయి తదితరులు ఉన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



చీరలు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని 8వ వార్డులో గల సేల్స్‌డిపో వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, నాయకులు ప్రదీప్‌రావు, తాడూరి రఘు, వలిబాబు, బాస పుల్లయ్య, గండెపల్లి నర్సయ్య, మెర్గు వెంకన్న, వార్డు సభ్యుడు నాగరాజు, తాడ్వాయి బీఆర్ఎస్ నాయకురాలు రాజశ్రీ, డీలర్ సుమనశ్రీ పాల్గొన్నారు.

పరామర్శ



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాగజ్యోతి

ములుగు రూరల్ : ములుగు మండలంలోని దేవగిరిపట్నం, బండారుపల్లి గ్రామాలకు చెందిన జగన్నాథం, మలిశెట్టిలు మృతి చెందారు. మాజీ ఎంపీటీసీ జగన్నాథం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఆదివారం పరామర్శించారు. ఆమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అధికారంలోకి రాగానే 'ఆరు గ్యారంటీ'లు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు రూరల్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, రూ. 500లకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, ఉన్నత చదువుల విద్యార్థులకు రూ. 5లక్షల ఉచిత సదుపాయం, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు రూ. 2,500 చెల్లిస్తామని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గోపిదాసు ఏడుకొండలు, కృష్ణ, శరత్, వినయ్, సాహిత్, అరవింద్, సంపత్, విజయ, మణి తదితరులు పాల్గొన్నారు.

గుర్రం వెంకటేశ్వర్లుకు నివాళి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వర్ధంతి సభను వంకా రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా అధ్యక్షుడు తమ్మల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గుర్రం వెంకటేశ్వర్లు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేసినప్పుడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నర్సింహాచారి, గ్యానం వాసు, తోట నాగేశ్వరావు, గుర్రం పుల్లారావు, చిట్టెం ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

క్షుద్రపూజల కలకలం

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారి జంపన్నవాగు మూడో బ్రిడ్జి వద్ద ఆదివారం క్షుద్రపూజల కలకలం రేపింది. ప్రధాన రోడ్డుపై నిమ్మ, గుమ్మడికాయలు, కుండలు, ప్రమిదలతో పసుపు కుంకుమలు కలిపిన అన్నం ఉండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అటు వైపు వెళ్లేందుకు జంకుతున్నారు.

ద్విచక్ర వాహనం ఢీ..

● విద్యార్థి పరిస్థితి విషమం

వాజేడు : రోడ్డు దాటుతున్న ఓ విద్యార్థిని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉంది. విద్యార్థి తండ్రి చిడెంపెల్లి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు మండల కేంద్రానికి చెందిన చిడెంపెల్లి రోహిత్ ఆదివారం మండపాక సమీపంలో ఉన్న తమ పొలాన్ని చూడటానికి వెళ్లాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం రోహిత్‌ను బలంగా ఢీ కొట్టడంతో అతడి ముక్కు, చెవులు, నోట్లో నుంచి రక్తం వచ్చింది. హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎస్ఎస్‌తాడ్వాయి: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి : ఏటూరునాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుతో పరిపాలనను సులభతరం చేసినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేడారం జాతర మాజీ చైర్మన్లు కొర్నెబెల్లి శివయ్య, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చల్లా రజినికర్ రెడ్డి, సీనియర్ నాయకులు పిన్నింటి యాదిరెడ్డి, బండారి చంద్రయ్య, కృష్ణప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, కొర్నెబెల్లి శేషగిరి, రామయ్య, రాంచందర్, గోపాల్‌రెడ్డి, సల్లూరి లక్ష్మయ్య, వినోద్ కుమార్, సలేందర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల హర్షం

ఏటూరునాగారం : ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేసినందుకు ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు గండెపల్లి సత్యం మాట్లాడుతూ.. బీజేపీ ఆధ్వర్యంలో ఇటీవల నిరాహార దీక్షలు చేశామన్నారు. రెవెన్యూ డివిజన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు. హరిబాబు, జనార్ధన్, చక్రవర్తి, సురేష్, శ్రీను, రఘు, శ్రీనివాస్, రమేశ్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



దాతలను సన్మానిస్తున్న సీఐ రాజు

ఏటూరునాగారం : రక్తదానం.. మరొకరికి ప్రాణదానమని స్థానిక సీఐ మండల రాజు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఆదివారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి హాజరై రక్తదానం చేసిన వారిని సీఐ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గర్భిణులకు కావాల్సిన రక్తాన్ని నిల్వ చేసేందుకు ఈ రక్తదాన శిబిరంలో వచ్చిన యూనిట్లను ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారన్నారు. బ్లడ్ డోనర్స్ నిర్వాహకుడు వహీద్ కృషితో అనేక మందికి రక్తం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషా, అబ్బు సతీష్, కత్తెర శ్రీనివాస్, పిట్టల శివ, అజ్మత్‌ఖాన్, పెండ్యాల ప్రభాకర్, తడక సుమన్, కొడెల నరేష్, కర్నె ప్రణయ్, అల్లంల చంటి, పూజారి వెంకటేష్, గజ్జల సుమన్, సజీదాబేగం, ఎట్టి స్వరూప, చిడెం ప్రకాశ్, బండపల్లి సంతోష్, ఎండి. అజహర్, చింతకింది రాజు, సమీనా, బచ్చు సతీష్ పాల్గొన్నారు.

బడి పిల్లలను కూలీలుగా మార్చొద్దు



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మంగపేట : బడి ఈడు పిల్లలను కూలీలుగా మార్చొద్దని రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రావుల భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని రాజుపేట పరిధిలోని దేవనగరం, కత్తిగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఉపాధ్యాయులు గడ్డ శ్రీనివాస్, పాయం వీరనారాయణతో కలిసి ఇంటింటికి వెళ్లి పాఠశాలకు రాకుండా ఇంటివద్ద ఉంటు కూలీ పనులకు వెళ్తున్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. అనంతరం చదువు ప్రాముఖ్యతను వివరించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలను కూలీ పనులకు తీసుకువెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిని కూలీలుగా మార్చడం సరికాదన్నారు.

రెవెన్యూ డివిజన్ ప్రజల విజయం



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నృత్యాలు చేస్తున్న లక్ష్మీనర్సింహారావు తదితరులు

● బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం : రెవెన్యూ డివిజన్‌గా ఏటూరునాగారాన్ని ప్రకటించడం ఆరు మండలాల్లోని ప్రజల విజయమే అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జయశంకర్‌కు నివాళులర్పించి బస్టాండ్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి బాణసంచా కాల్చి సంబురాలు, నృత్యాలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు హాజరై మాట్లాడారు.ఆరు మండలాల్లోని ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారని అన్ని వర్గాల ప్రజల విజయమే రెవెన్యూ డివిజన్ అని ఆయన తెలిపారు. ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, వాజేడు, వెంకటాపురం(కె), కన్నాయిగూడెం మండలాల్లోని ప్రజల సమస్యలను ఆర్డీఓ కార్యాలయం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి జటిలమైన భూసమస్యలను ఇప్పుడు పరిష్కరించుకునే అవకాశం దక్కిందన్నారు. ములుగు జిల్లాపై కేసీఆర్‌కు ప్రత్యేక మమకారం ఉందని చెప్పారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కుల సంఘాల నాయకులు నాగజ్యోతి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్‌తోనే గ్రామాలు, మండలాల అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలకు చేరవేసే బాధ్యత తనదే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయనాగరాజు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి వలియాబీసలీం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజాపాష, కాళ్ల రామకృష్ణ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కూనూర్ మహేష్ గౌడ్, తుమ్మ మల్లారెడ్డి, వలిబాబు, కాకులమర్రి ప్రదీప్ బాబు, దన్నపునేని కిరణ్, ఎంపీటీసీలు కోట నరసింహులు, కుమ్మరి స్వప్నచంద్రబాబు, తాడూరి రఘు, మాజీ ఎంపీపీ కోనేరు నగేష్, సర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న రాజేందర్

భూపాలపల్లి రూరల్: జిల్లా అభివృద్ధి విషయంతో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలల క్రితం భూపాలపల్లికి వచ్చిన ఐటీ మంత్రి కేటీఆర్ ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేసినప్పటికి ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. ఎస్సీ హాస్టల్లో చదువుకుంటున్న పిల్లలకు భోజనాలు పెట్టే పరిస్థితి లేదన్నారు. చిట్యాలలో హాస్టల్ విద్యార్థులు రోడ్డెక్కిన పరిస్థితి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండా మంత్రి కేటీఆర్ భూపాలపల్లిలో అడుగు పెడితే కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపి పర్యటనను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ కోశాధికారి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అర్బన్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు బొౌతు రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రజనీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు అధ్యక్షుడు బొౌతు రాజేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న గొర్రె సాగర్

చిట్యాల: మండలంలోని నైన్‌పాక, బావుసింగ్‌పల్లి, జడలపేట, వరికోల్‌పల్లి గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలకు నైన్‌పాక రైతు వేదికలో జెడ్పీటీసీ గొర్రె సాగర్ చేతుల మీదుగా ఆదివారం ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్టుమిషన్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మంజుల, సర్పంచ్ లక్ష్మీఐలయ్య, ఎంపీటీసీ కట్టెకోళ్ల రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కామిడి రత్నాకర్‌రెడ్డి, దామెరబోయిన నారాయణరావు, పెండెల సాంబయ్య , డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో శాంతిభద్రతల పరిరక్షణ



మాట్లాడుతున్న ఎస్సై అభినవ్

కాటారం: సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ నెలకొంటుందని ఎస్సై అభినవ్, ట్రైనీ ఎస్సై ప్రసాద్ అన్నారు. కాటారం మండలం కొత్తపల్లి, ఒడిపిలవంచ గ్రామాల్లో ఎస్సైలు గ్రామస్తులకు సీసీ కెమెరాల నిర్వహణపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు ఎంతో ప్రయోజనకరం అని, వంద మంది పోలీసులతో సమానంగా ఒక్కో సీసీ కెమెరా పని చేస్తుందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒకరిని ఒకరు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎస్సైల వెంట సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.